
# మనం
## కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

మంగళవారం | 28 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 6



**బ్రహ్మోత్సవాలకు భారీ భద్రత ఏర్పాటు**

ఎస్పీ అగ్గడి భాస్కర్

6లో

# ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, ఫిబ్రవరి 27 (మనం ప్రతినిధి): ప్రజావాణిలో ప్రజల సమస్యలు తెలుపుతూ సమర్పించిన అర్జీలను పరిశీలన చేసి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనా రాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమం లో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుండి (44) అర్జీలను స్వీకరించారు. స్వీక రించిన అర్జీలను

మిగతా 2లో..

# మున్సిపల్ బడ్జెట్ సమావేశం

### హాజరైన ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్




మెట్‌పల్లి, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ ఆధ్వర్యంలో 2023-2024 సంవత్సరానికి సంబంధిం చిన సాధారణ బడ్జెట్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కోరుట్ల

మిగతా 2లో..

**తునికాకు సేకరణదారులకు బోనస్ చెల్లింపు ప్రక్రియకు శ్రీకారం**

మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

# చెట్లను సంరక్షించడం అందరూ బాధ్యతగా తీసుకోవాలి

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): అడవుల వల్ల మానవాళికి ఎంతో లాభం చేకూరుతుందని, స్వచ్ఛమైన సహజ సిద్ధమైన వాయువును అందిస్తూ ఆరోగ్యాలను కాపాడుతున్న చెట్లను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లాలోని చింతల మానేపల్లి మండల కేంద్రంలో అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 2016 నుండి 2021 వరకు తునికి ఆకు సేకరణ నికర ఆదాయం బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, సి.సి.ఎఫ్. ఆర్.యం. డొబ్రియల్, సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల శాసనసభ్యులు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కుతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెట్లను కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, అడవుల వలన మానవాళికి ఎంతో లాభం చేకూరుతుందని, ప్రభుత్వం అటవీ శాతం

మిగతా 6లో..



# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

పెద్దపల్లి, ఫిబ్రవరి 27 (మనం ప్రతినిధి): మండలంలోని ఆయా గ్రామాలలో బ్రాహ్మణపల్లి, పెద్దబొంకూరు గ్రామంలో సోమవారం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా అంతర్గత సీసీ రోడ్డుల నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి, మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్,సర్పంచ్ మానస,ఎంపిటీసీ వసంత, ఉప సర్పంచ్ కల్వల సంపత్, గ్రామశాఖ అధ్యక్షుడు మిట్టపెల్లి శ్రీనివాస్, మాజీ





సర్పంచ్ సరోత్తంరెడ్డి, లక్ష్మీరాజం, రాయమల్లు, వెంకటేశం, శ్రీనివాస్, సంపత్ కుమార్, సిపెల్లి శ్రీనివాస్, ఎనగందుల శ్రీనివాస్, రాజేశం, భీమయ్య,నరేష్, జయరాజ్,గ్రామ పాలక వర్గం, గ్రామప్రజలు,బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి మాఫియాను అరికట్టాలని వినతి



పెద్దపల్లి, ఫిబ్రవరి 27(మనం ప్రతినిధి): అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని అక్రమంగా మట్టి మాఫియాను అరికట్టాలని బీజేపీ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్‌రావు జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. పెద్దపల్లి మండలంలోని రాగినేడు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి, (దొంగబోరు) ప్రాంతం నుండి అక్రమంగా మట్టి మాఫియా మట్టిని తరలిస్తున్నారని, ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ మట్టిని తరలిస్తున్నారని బీజేపీ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్‌రావు వినతిలో కోరారు. ఈవ్యవహారం రెవెన్యూ మరియు మైనింగ్ శాఖల కనుసన్నలలో జరుగుతున్నదని, వెంటనే స్పందించి మట్టి మాఫియాపై, వారికి సహకరిస్తున్న వివిధ శాఖల అధికారులపై తగు చర్యలు తీసుకొని అక్రమ మట్టి మాఫియాకు అడ్డుకట్ట వేయాలని ఆవినతిలో కోరారు.

## నేడు సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్

పెద్దపల్లి, ఫిబ్రవరి 27(మనం ప్రతినిధి): దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం మంగళవారం ఉదయం 11గంటల నుండి మీ -సేవా కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీ ణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికెట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికెట్ ఉన్నవారు రెన్యూవల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్న వారు మార్చి 2,16వ తేదీలలో నిర్వహించు క్యాంపు స్లాట్‌ల కొరకు, దృష్టి లోపం ఉన్న వారు మార్చి 9వతేది నాటి స్లాబ్ కొరకు, మానసిక అంగవైకల్యం, బుద్ధి మాన్యం ఉన్నవారు మార్చి 15వ తేది స్లాట్ కొరకు, వినికిడి లోపం గలవారు మార్చి 22నాటి స్లాట్ నమోదు కొరకు ఫిబ్రవరి 28న ఉదయం 11గంటల నుండి మీసేవా కేంద్రాలలో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాఫీ, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్‌లను తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ శ్రీధర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి..

పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరణకు గురైన దరఖాస్తుల విషయమై సవివరమైన వివరణతో దరఖాస్తుదారులకు తెలపాలని సూచించారు.

## మున్సిపల్ బడ్జెట్ సమావేశం



మొదటి పేజీ తరువాయి..

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, అదరనపు కలెక్టర్ మంద మకరందలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా 2023-2024 సంవత్సరానికి చెందిన ఖర్చులు, మిగులు వార్షికాదాయాలను ఇంచార్జి కమిషనర్ చదివి వినిపించగా, పాలకవర్గ సభ్యులందరూ ఆమోదం తెలిపారు. అనతరం అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక సంఘ కార్యక్రమాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలన్నారు. ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడు తూ పురపాలక సంఘ పరిపాలనలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలి పారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినిపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాణినికేతన్ ఎంబిఎ కళాశాలలో ఘనంగా రేవప్-2023




కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): వాణినికేతన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ కళాశాల ప్రాంగణంలో రేవప్ 2023 పేరిట గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్, శాతవాహన యూనివర్సిటీ ఈసీ మెంబర్ ఐ.దీపిక మాట్లాడుతూ జూనియర్లు, సీనియర్ల మధ్య స్నేహపూర్వక సంబంధాల కోసం ఇలాంటి కార్యక్రమాలు ఏటా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థినీ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్ధేశించుకుని దాన్ని సాధించడానికి సన్నద్ధం కావాలన్నారు. ఎంబీఏ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.శారద మాట్లాడుతూ తమ కళాశాలలోని విద్యార్థులకు బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగం సాధించేలా తర్ఫీదిస్తున్నామని, ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం అకాడమిక్ పరంగా ఉత్తమ ఫలితాలతో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపల్ డి.వేణుగోపాల్ రెడ్డి, బిఇడి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రశాంత్ రావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

### అదనపు కలెక్టర్‌కు ఏబివిపి వినతి



పెద్దపల్లి, ఫిబ్రవరి 27(మనం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాల వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అఖిల భారతీయ విద్యార్థీ పరిషత్ నగర కార్యదర్శి బండి రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా నగర కార్యదర్శి బండి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు రూ.5వేల మూడు వందల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు ఉండగా వాటిని విడుదల చేయకపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రైవేట్ కళాశాలలు లాభర్జనే ధ్యేయంగా విద్యార్థుల నండి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలపైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు నియంబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఆవినతిలో కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల నాగచంద్ర, నాయకులు శ్రీపతి సాయితేజ పాల్గొన్నారు.

## రాజ్‌కుమార్‌కు అభినందనలు తెలిపిన సినీ నటుడు గోపిచంద్



వీణవంక-ఫిబ్రవరి 27(మనం న్యూస్) : మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో సినీ నటుడు గోపిచంద్ అభిమాని.అభ్యుదయ రైతు ఒజ్జ రాజ్‌కుమార్ తన పొలంలో గోపిచంద్ పేరుతో వరి నారును అలికి తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గోపిచంద్ హైదరాబాద్‌లోని తన నివాసానికి రాజ్‌కుమార్‌ను పిలిపించుకొని అభినందించారు. కష్టపడి పంట వేసిన అభిమానిని చూసి గోపిచంద్ ఎంతగానో మురిసిపోయారు. దీంతో హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన బిజేపి నాయకులు మారం తిరుపతిరెడ్డి, లకోట వెంకన్న,మోర్తాల రఘువరణ్, కృష్ణారావు,లోనే రాజులు హర్షం వ్యక్తం చేశారు. తదుపరి రాజ్‌కుమార్ మాట్లాడుతూ వ్యవసాయరంగ అభివృద్ధికి తన యొక్క సూచనలు,సహాయసహకారాలు అందించాలని గోపిచంద్‌ను కోరారు.

# పేద, బడుగు వర్గాల ఆశాజ్యోతి బిఆర్ఎస్ ప్రభుత్వం

## ఎమ్మెల్యే రసమయి

శంకరపట్నం, ఫిబ్రవరి 27 (మనం న్యూస్)ః పేద, బడుగు వర్గాల ఆశా జ్యోతి బిఆర్ఎస్ ప్రభుత్వమని, నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు కెసిఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రథసారధి చైర్మన్ రసమయి బాలకిషన్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టి పేదలకు అందిస్తున్నారన్నారు. సోమవారం పొద్దుపొడుపు కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడికల్, వంకాయ గూడెం, కేశవపట్నం, మొలంగూర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించి పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎం సహాయనిధి చెక్కులను





పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకిషన్ మాట్లాడుతూ తెలంగాణ తొలి సిఎం కెసిఆర్ దేశ ప్రయోజనం కోసం బిఆర్ఎస్ పార్టీని స్థాపించి దేశ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. పేద కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు తెలంగాణలో ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలైన రైతుబంధు, దళిత బంధు, రైతు బీమా దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపి పులికోట రమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ సాగి మలహాల్ రావు, సర్పంచులు కీసర సంపత్ సుజాత, రాజయ్య, భద్రయ్య, ఎంపిటిసి సభ్యులు బుద్ధార్తి వరలక్ష్మి సంపత్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీతి మృతికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

### - మృతికి కారణమైన సైఫ్‌ను ఉరితీయాలి

### : బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్



కరీంనగర్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్)ః వరంగల్ జిల్లాలో మెడికల్ విద్యార్థిని ప్రీతి మృతికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఆమె మృతికి ప్రధాన కారణమైన సైఫ్ ను ఉరితీయాలని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి, నేషనల్ కమిషన్ తెలంగాణ మైనార్టీ బోర్డు మెంబర్ ఎండి.ముజీబ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కరీంనగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యంతోనే రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని, బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రాంతం అత్యాచారాలు, హత్యలు, దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న డాక్టర్ ప్రీతి మరణం బాధించిందన్నారు. ప్రీతి విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుతోనే ఆమె మరణించిందని, లోగడ ఆమె ఫిర్యాదు చేసిన నాడే ప్రభుత్వం పట్టించుకుంటే నేడు ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. అందుకే ముమ్మాటికి ఇది ప్రభుత్వ హత్యేనని , దీనికి కెసిఆర్ ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థి ప్రీతి విషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించకపోవడం దారుణమన్నారు. కెసిఆర్ పాలనలో ఎంఐఎం, బి ఆర్ఎస్ పార్టీల ఆగడాలు శృతిమించుతున్నాయని, ఇలాంటి ఘటనలు జరగడానికి ఆ పార్టీలు అవలంబిస్తున్న విధానాలే కారణమని ఆరోపించారు. ప్రీతి ఆత్మహత్య ఘటనపై నిష్పాక్షిక విచారణ జరపాలని, నిందితుడిని కఠినంగా శిక్షించి ఉరితీయాలని, భవిష్యత్తులో అమ్మాయిలకు ఇలాంటి దుస్థితి రాకుండా కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విచ్చలవిడి డ్రగ్స్, గంజాయి సరఫరాతో యువతి యువకుల జీవితాలు నాశనం అవుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. డ్రగ్స్ గంజాయి వాడకంతో యువతీ, యువకులు పెడదారిపడుతు జీవితాలు నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



## ముత్తారం మండల గౌడ జనహక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడుగా దేవేందర్‌గౌడ్

ముత్తారం,ఫిబ్రవరి 27 మనం న్యూస్ : ముత్తారం మండంలోని పారుపెల్లి గ్రామంలో గౌడ జనహక్కుల పోరాట సమితి ముత్తారం మండల అధ్యక్షునిగా భూషణవేన దేవేందర్‌గౌడ్‌ను నియమించినట్లు గౌడ జనాకుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సోమవారం ముత్తారం మండలం పారుపెల్లి గ్రామంలో రాష్ట్ర కార్యదర్శి మాచిడి రవితేజగౌడ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోల విజయకుమార్‌గౌడ్ నియామక పత్రాన్ని దేవేందర్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షునికి, జిల్లా నాయకులకు మండల గౌడ కులస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బోడ బాపుగౌడ్,కోట ఎల్లయ్యగౌడ్,బోడ శ్రీనుగౌడ్ ,బోడ రాములుగౌడ్,బోడ చిన్న మల్లయ్యగౌడ్,మెట్టు రామ లక్ష్మణ్, మెట్టు సమ్మయ్యగౌడ్ ,కలవల శ్రీనుగౌడ్,బోడ రాజయ్యగౌడ్, మాదాసి సమ్మయ్యగౌడ్,భూషణవేన సంతుగౌడ్,భూషనవేన లక్ష్మణ్ గౌడ్, కోట వీరేశంగౌడ్,బోడ మధుకర్‌గౌడ్,బోడ అరవింద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ బచావో సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి, ఫిబ్రవరి 27(మనం ప్రతినిధి): డిల్లీలోని హెచ్‌కేఎస్ సుర్జిత్ భవన్‌లో రెండు రోజుల పాటు జరిగే జాతీయ మేథో మధన సదస్సు పోస్టర్‌ను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సోమవారం అమరవీరుల స్థూపం వద్ద వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ముడిమాడుగుల మల్లన్న, తాడూరి శ్రీమాన్‌లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్ఫూర్తిని కొనసాగించడం, అన్ని మత తీవ్రవాద భావజాలాన్ని అడ్డుకోవడం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడటం కోసం, విద్యా, వైద్యాన్ని ప్రభుత్వాలే ఉచితంగా అందించడం, ప్రజల మౌళిక సదుపాయాలు అందించడం, సమగ్రమైన విధివిధానాలను రూపొందించడం కోసం డిల్లీలో జరిగే జాతీయ సదస్సులో అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు విద్యార్థి, యువజనులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎరుకల రాజన్న, విరసం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బాలసాని రాజయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య,



ప్రజాసంఘాల నాయకులు బండారి రాజలింగం, గొట్టె లింగన్న,స్వామి, సుధాకర్, బక్కయ్య, శంకర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల కాపరులు నట్టల నివారణ మందు సద్వినియోగం చేసుకోవలి

### సర్పంచ్ అత్తే లలిత



ముత్తారం, ఫిబ్రవరి 27 మనం న్యూస్ : గొర్రెలకు,మేకలకు వచ్చే వ్యాధులతో జాగ్రత్తగా ఉండేందుకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అత్తే లలిత పేర్కొన్నారు. సోమవారం ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో పశువైద్యాధికారి అజయ్ కుమార్‌తో కలిసి గ్రామసర్పంచ్ అత్తే లలిత గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశువుల కోసం ప్రధానంగా గొర్రెల,మేకల కాపరుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. అందులో భాగంగానే సంవత్సరానికి మూడు సార్లు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తుందన్నారు. అనంతరం పశువైద్యుడు అజయ్‌కుమార్,గొర్రెల కాపరులకు,గొర్రెలకు, మేకలకు వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. నట్టల వలన ఇతర వ్యాధుల వలన గొర్రెలకు వచ్చే సమస్యలను వాటి నివారణ మార్గాలకు గొర్రెల కాపరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రేఖా రాణి,గాదనవేన కుమార్,కనవేన కొమురయ్య, నర్ర రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## చేనేత ఐక్యవేదిక మీడియా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా శ్రీనివాస్



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్)ః జాతీయ చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ మీడియా విభాగం కార్యదర్శిగా కరీంనగర్‌కు చెందిన ఎలిగేటి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎలిగేటి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న చేనేత సమస్యలపై పోరాడుతూ మీడియా, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. చేనేత ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు చేనేత కార్మికుల పరిరక్షణ సంక్షేమానికై అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర మీడియా కమిటీ కార్యదర్శిగా నియమించిన రాపోలు వీర మోహన్ కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల



మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్)ః మెట్ పల్లి మండలంలోని వేంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి తండ్రి శంకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించగా సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. రాజేశ్వర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కరీంనగర్ కలెక్టర్‌కు యూనిసెఫ్ ప్రశంస

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): ‘రీంనగర్ జిల్లాలో మాతా శిశు సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళుతూ, నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత అనీమియా ముక్త్ కరీంనగర్ కార్యక్రమాలను వినూత్న రీతిలో నిర్వహిస్తు, ఇటీవలనే కరీంనగర్ ఓడిఎఫ్ ప్లస్ లో, జాతీయస్థాయిలో 5స్టార్ రేటింగ్ సాధించిన సందర్భంగా యూనిసెఫ్ వారు జిల్లా కలెక్టర్ ఆర్. వి కర్ణన్ ను ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రశంసించారు. కరీంనగర్ జిల్లా స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ కి యూనిసెఫ్ 2016 నుండి సహకారం అందిస్తూ వస్తుంది. పల్లె ప్రగతి స్ఫూర్తిని కొనసాగిస్తూ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్ జిల్లా స్వచ్ఛతలో జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సంతోషంగా ఉందని, యూనిసెఫ్ కూడా తమ వంతు సహకారం అందిస్తూ, ఈ అవకాశాన్ని కల్పించడం జిల్లాకు గర్వకారణం అని జిల్లా కలెక్టర్ కర్ణన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సోమవా రం హైదరాబాద్ యూనిసెఫ్ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన పలువురు యూనిసెఫ్ భాగస్వాముల సమక్షంలో యూనిసెఫ్ ప్రధాన కార్యాలయం నుండి భారత దేశం ప్రతినిధి సైంతియా ఎంసీ కాఫీరె, హైదరాబాద్ చీఫ్, మిస్ మెయిటల్ రూసడియా టిఎస్పీపిసిఆర్ చైర్మన్ శ్రీనివాసరావు, వాష్ ఆఫీసర్ వెంకటేష్ తదితరులు కలెక్టర్‌ను ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు, ప్రత్యేకించి కరీంనగర్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద అమలవుతున్న దళిత బంధు, అనిమీయా ముక్త్ కరీంనగర్, పోషణ అభియాన్, మన ఊరు మన బడి ఆరోగ్యం, మహిళా



సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల సమన్వయంతో చేస్తున్న కృషి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో యూనిసెఫ్, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ చేస్తున్న కార్యక్రమాల బుక్ లెట్ ను ఆవిష్కరించారు. కలెక్టర్ వెంట కరీంనగర్ జిల్లా యూనిసెఫ్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ కిషన్ స్వామి, క్లస్టర్ ఫెసలిటేటర్ రవీందర్ పాల్గొన్నారు.

### హర్యానా సిఎం చేతుల మీదుగా
## కరీంనగర్ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్‌కు రక్షక-2023 అవార్డు




కరీంనగర్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం, అమృత్ మహోత్సవ్ 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా విరివిగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంద సహాయ కార్యక్రమాలు చేపట్టిన బిజెపి నాయకులు, కరీంనగర్‌లోని ఒకటవ డివిజన్ తీగలగుట్టపల్లి కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్, హర్యానా సిఎం మనోహర్ లాల్ చేతుల మీదుగా రక్షక-2023 అవార్డు అందుకున్నారు. సమాజంలోని కడు పేదల కోసం, తలసేమియా పిల్లల కోసం, అత్యవసర సమయాల్లో రక్తం కావలసిన వారి కోసం ఆగస్టు మాసం నుండి డిసెంబర్ వరకు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలను నిర్వహించినందుకుగాను నిఫా సంస్థ కొలగాని శ్రీనివాస్‌కు ఈ అవార్డును అందించింది. ఆయన చేసిన స్వచ్ఛంద సేవను గుర్తించి, హర్యానా రాష్ట్రంలోని కర్నాల్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రక్షక 2023 అవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. అంతర్జా తీయ సంస్థ అయినా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ అండ్ యాక్టివిటీస్ అంతర్జా తీయ సంస్థ ద్వారా ఈ అవార్డు కార్పొరేటర్ శ్రీనివాస్ కు లభించింది.

## ఎల్ ఓసి అందించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల



మెట్ పల్లి, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): అనారోగ్యాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న ఇద్దరి వైద్య ఖర్చుల నిమిత్తం నాలుగు లక్షల రూపాయల విలువ చేసే ఎల్ వో సి చెక్కులను సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట విద్యాసాగర్ రావు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బండ లింగాపూర్ గ్రామానికి చెందిన పి గణేష్‌తో పాటు ఇబ్రహీంపట్నం మండలంలోని ఫకీర్ కొండాపూర్ గ్రామానికి చెందిన శంకరమ్మలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రెండు లక్షల రూపాయల చొప్పున ఎల్ఓసిలను వారి కుటుంబ సభ్యులకు అందించినట్లు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాగింగ్ దిష్టిబొమ్మ దగ్ధం




కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): డాక్టర్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేసి, జమున కళాశాలలో ర్యాగింగ్ వల్ల మరణించిన రక్షిత మరణం పై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ చౌరస్తా వద్ద ర్యాగింగ్ పాల్పడుతున్న వారి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గజ్జల శ్రీకాంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ, జిల్లా కమిటీ సభ్యులు రత్నం, సురేష్, మనోజ్, శ్రీవాణి, నాయకులు వినయ్, సారిక, రమ్య, పూజిత, నవ్య, త్రిష, అరుణ, అంజలి, శ్రీలేఖ, అశ్విత, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా సిపిఎం ధర్నా



సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేశ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ధరలు పెంచుకుంటూ ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతూ ప్రజలను మరింత పేదరికంలోకి నెడుతుతుందన్నారు. కరీంనగర్ ఎంపిగా గెలిచిన నాటి నుంచి బండి సంజయ్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏ ఒక్క పని కూడా ఇప్పటివరకు చేయలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి సిరిసిల్లలో శంకుస్థాపన చేసిన ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు తెప్పించి నిర్మాణం పూర్తి అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రవెల్లి నాగరాజు, కోడం రమణ, అన్నల్దాస్ గణేష్, మల్లారపు ప్రశాంత్, ఎలిగేటి రాజశేఖర్, నక్క దేవదాస్, గోవిందు లక్ష్మణ్, సామల కవిత, శ్రీపతి మునిందర్, బెజుగం సురేష్, ముశం శంకర్, మహమ్మద్ అక్రమ్, గడ్డం రాజశేఖర్, ఒగ్గు గణేశ్, సందుపట్ల పోచమల్లు పాల్గొన్నారు.

### ప్రీతి మృతిపై హైకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలి
#### మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు కుమార్




ఇల్లందకుంట, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): కాకతీయ మెడికల్ కళాశాల పిజి మొదటి సంవత్సరం విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతిపై రాష్ట్ర హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రీతి కుటుంబానికి న్యాయం చేసి 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. కాకతీయ మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ను అరికట్టడంలో విఫలమైన సూపరింటిండెంట్, ప్రిన్సిపాల్ లను తక్షణమే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ర్యాగింగ్‌ను అరికట్టేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ప్రీతి, రక్షిత మరణాలపై విచారణ నిర్వహించి, న్యాయం చేయాలని

### విద్యార్థి సంఘాల ఆందోళన



సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): డాక్టర్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేసి, జమున కళాశాలలో ర్యాగింగ్ కారణంగా రక్షిత మరణించిన ఘటనపై విచారణ జరిపించి వారి కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, లంబాడి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బానోత్ నరేష్ నాయక్‌లు మాట్లాడుతూ రోజురోజుకు అమ్మాయిల పైన దాడులు, ర్యాగింగ్లు పెరిగిపోతున్న నేపథ్యంలో రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. తమపై సీనియర్స్ ర్యాగింగ్ చేశారని, కళాశాల ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం వల్లనే ప్రీతితో పాటు నర్సంపేటలోని జమున కళాశాలలో రక్షిత అనే విద్యార్థినులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. యాజమాన్యాలు కనీసం స్పందించకపోవడం వలన దాడులు పెరిగిపోతున్నాయని కావున కళాశాల యజమాన్యంతో పాటు ర్యాగింగ్ చేసిన సీనియర్స్ ను సస్పెండ్ చేసి ఇంకా ఏ విద్యార్థికి కూడా అలా జరగకుండా ఉండేలా చూడాలని డిమాండ్ చేశారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అమ్మాయిలపై దాడులు పెరిగిపోతున్నా కళాశాల యజమాన్యాలు ఎలాంటి స్పందన లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యార్థినులకు తగిన రక్షణ కల్పించే విధంగా ర్యాగింగ్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నాగరాజు, భీం ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగురి రంజిత్, ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల, బంజారా సంఘం నాయకులు గోపి నాయక్ బుర్ర రవితేజ, మహ్మద్ సద్దాం, ఎస్ఎఫ్ఐ నాయకులు నర్సింహులు, అరవింద్, నౌసిలాల్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇప్పలపల్లెలో పౌరహక్కుల దినోత్సవం

ముత్తారం,ఫిబ్రవరి 27 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో మంగళవారం ఎస్సీ,ఎస్టీల పై అత్యాచారం లపై నివారణ కొరకు ప్రజలలో అవగహన కల్పిచేందుకు పౌరహక్కుల దినోత్సవం జరుపుటకు ఆదేశించినట్లు ముత్తారం తహసీల్దార్ వరందన్ తెలిపారు.

# గరం గరంగా మండల పరిషత్ సమావేశం



ఇల్లందకుంట, ఫిబ్రవరి 27 (మనం న్యూస్)៖ కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం గరం గరంగా కొనసాగింది. ఎంపిపి సరిగొమ్ముల పావని వేంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధికారుల పనితీరు పట్ల ఎంపిపితో సహా సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన సమావేశాల సందర్భంగా ప్రస్తావనకు వచ్చిన

**- అధికారుల తీరుపై ఎంపిపి ఆగ్రహం**

**- సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సభ్యుల నిరసన**

సమస్యలను పరిష్కరించడంలో ఆయా శాఖల అధికారులు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. గ్రామాల్లో నిర్వహిస్తోన్న ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాల నిర్వహణ సందర్భంగా ప్రజాప్రతినిధులను పట్టించుకోకుండా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ లో ఏర్పడిన సమస్యల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ కలల రాజిరెడ్డి గుర్తు చేశారు. ఈ సమస్యను ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తారని రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంలో ఏర్పాటు చేసిన క్రీడా పాంగనానికి నిధుల ఎన్ని రోజుల్లో విడుదల చేస్తారో తెలిపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని మరుగుదొడ్ల విషయమై ఎంఈఓ శ్రీనివాసులును ప్రశ్నించగా మన ఊరు మన బడి కార్యక్రమంలో వాటికి కావలసిన ఏర్పాట్లను చూస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రఫీ ఖాన్, కలాల రాజిరెడ్డి, మొగిలి, ఎంపిటిసి సభ్యులు తెడ్ల ఓదెలు, ఐలయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాచపల్లిలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం



ఇల్లందకుంట, ఫిబ్రవరి 27 (మనం న్యూస్)៖ ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ దూస ఆదిలక్ష్మి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరు కంటి పరీక్ష చేయించుకుని, ఉచిత కంటి అద్దాలను పొందాలని తెలిపారు. తెలంగాణను అంధత్వరహిత రాష్ట్రంగా మార్చేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని 125 మందికి పరీక్షలు నిర్వహించి, అవసరమున్న 25 మందికి కంటి అద్దాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, ఎంపిటిసి సభ్యులు బీరయ్య, డాక్టర్ నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, అశోక్, రాజు, ఆప్తాల్మజిస్ట్ రవి కిరణ్, స్వప్న, రోజా, వార్డ్ మెంబర్లు ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**ఎమ్మెల్యే రసమయి**



తిమ్మాపూర్, ఫిబ్రవరి27 (మనం న్యూస్)៖ తిమ్మాపూర్ మండలం మాహాత్మానగర్ గ్రామంలోని రాంలీలా మైదానంలో మార్చి 6వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం సభాస్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సామాజిక సేవా, కళా విశిష్ట సేవలందించిన మానకొండూర్ నియోజకవర్గంలోని మహిళా మూర్తులకు స్త్రీ శక్తి పురస్కాలను ప్రధానం చేసి ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కవిత, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. టివి యాంకర్ ఉదయభాను, శివపార్వతితోపాటు ప్రముఖ సీరియల్ నటీమణులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని రసమయి తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మెన్ జివి.రామకృష్ణారావు, జడ్పిటిసి సభ్యులు సిద్ధం వేణు, తాళ్లపల్లి శేఖర్ గౌడ్, మాడుగుల రవీందర్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిపి ఊట్కూరి వెంకటరమణ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, నాయకులు గంప వెంకన్న, మహిపాల్ రెడ్డి, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి, చల్ల రవీందర్, గూడూరి సురేష్, కనగండ్ల తిరుపతి, పొన్నం అనిల్ గౌడ్, రామంచ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బ్లూబెల్స్ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు




కరీంనగర్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్)៖ కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్ బ్లూ బెల్స్ పాఠశాలలో సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి సివి. రామన్ చిత్ర పటానికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విజ్ఞానశాస్త్రం లో రామన్ చేసిన పరిశోధనలు, సాధించిన విజయాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన అనేక రకాల సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు , ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెట్లను సంరక్షించడం అందరూ బాధ్యతగా తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి..

పెంచేందుకు అనేకమార్గాల ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 277.88 కోట్ల రూపాయల బోనస్ (నెట్ రెవెన్యూ) చెల్లింపు ప్రక్రియ సిర్పూర్ నియోజకవర్గం నుండి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో 50 మందికి చెక్కుల పంపిణీ జరిగిందని, లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లోనే బోనస్ డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. 2023వ సంవత్సరం తునికాకు సీజన్ లో రాష్ట్ర వ్యాప్తంగా 19 జిల్లాల్లో 225 యూనిట్లలో తునికాకును అటవీ అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో అటవీ శాఖ విక్రయించడం జరుగుతుందని, జిల్లాలోని 63 వేల 573 మంది లబ్దిదారులకు 31.58 కోట్లు చెల్లిస్తుండగా, ఒక్క సిర్పూర్ నియోజకవర్గంలోనే 48 వేల 418 మంది లబ్ధిదారులకు రూ.26.98 కోట్లు చెల్లించడం జరుగుతుంది అని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలో 2016 నుండి 2021 వరకు 14 యూనిట్ల ద్వారా 48 వేల మంది కూలీలకు సుమారు 27 కోట్ల రూపాయల రాయల్టీ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సీజన్ లో 2.27 లక్షల స్టాండర్డ్ బ్యాగుల తునికాకును సేకరించడం లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని మే నెల చివరి వరకు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ అడవి ద్వారా పండ్లు ఫలాలు అందుతున్నాయని, అడవిలో ఆకుల ద్వారా ఆదాయం సమకూరుతుందని, అడవిని కాపాడుకుందాం అని అన్నారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి తునికి ఆకు కట్టకు 2.05 రూపాయల నుండి 3 రూపాయలు పెంచడం చాలా సంతోషంగా ఉందని, బడుగు బలహీన వర్గాల కూలీలకు ఆదాయం పెంపొందుతుందని, అటవీ సేకరణ యూనిట్ల సంఖ్యను పెంచాలని కోరారు.

అడవికి, వన్యప్రాణులకు ఎలాంటి హాని కలగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిర్పూర్ లోని భీమన్న గుడి వద్ద అర్బన్ పార్క్ మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని, త్వరలోనే అర్హులైన గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ఇతర ప్రజా సంక్షేమ పథకాలకు నిధులు మంజూరు చేయడం, రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు వినోద్ కుమార్, శివ ఆశిష్ సింగ్, మండల ప్రజా పరిషత్ ప్రతినిధి నానయ్య, జెడ్పిటిసి సభ్యులు శ్రీదేవి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, సంబంధిత శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాలికలకు అవగాహన సదస్సు



కొమురం భీమ్ ఆసిఫాబాద్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్)៖ జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు షీటీం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఇంచార్జి సునీత మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస, ఈవ్ టీజింగ్ ,సైబర్ క్రైమ్‌లకు గురించి వివరించారు. ఎవరైనా హింసకు గురి అయిన పక్షంలో షీ టీమ్ ను సంప్రదించాలని సూచించారు . అత్యవసర సమయంలో 100 నంబరుకు గానీ, ఆసిఫాబాద్ షీటీమ్ నంబరు 87126 70564లో గానీ సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ నలంద, ఆసిఫాబాద్ షీటీం సభ్యులు స్వప్న, శ్రీలతతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన జివిఆర్



తిమ్మాపూర్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్)៖ కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం జగ్గయ్య పల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల ఈజిఎస్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ల పనులను బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ఎంపిటిసి సభ్యులు ఎరవేణి రామాంజనేయులు, గ్రామ సర్పంచ్ మల్లం దీపలక్ష్మణ్, ఉప సర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు బూరుగు కొమురయ్య, దర్మేందర్, మానకొండూర్ ఉపసర్పంచ్ నెల్లి మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తూరి జగన్ గౌడ్, నెల్లి శంకర్, దండబోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీతి మృతికి కారకున్ని ఉరి తీయాలి

### : ప్రపంచ మానవ హక్కుల మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్

### - మృతురాలికి కొవ్వొత్తులతో నివాళి



జమ్మికుంట, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): కాకతీయ మెడికల్ కాలేజ్ పిజి విద్యార్థి ప్రీతి మృతికి సంబంధించిన నిందితున్ని వెంటనే ఉరిశిక్ష తీయాలని ప్రపంచ మానవ హక్కుల మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు నకీర్త ప్రశాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రీతి మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటిస్తూ సోమవారం సాయంత్రం పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ విధుల్లో నిర్లక్ష్యం వహించిన కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అనస్తీసియా విభాగాధిపతిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ఈ మృతిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిట్టింగ్ జడ్జితో కమిటీని ఏర్పాటు చేసి ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ సెల్ కమిటీలు సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నిందితునికి సరైన శిక్ష విధించని పక్షంలో రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల్లోని విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పిట్ట అరుణ్ రాజ్, గెల్లు రాజు, అమ్మ వెంకటేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు భారీ భద్రత ఏర్పాటు

### ఎస్పీ అగ్గడి భాస్కర్



ధర్మపురి,ఫిబ్రవరి 27 మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్రానికి తల మాణికమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల మార్చి మూడవ తేదీ నుండి ప్రారంభం కాబోతుండడంతో జగిత్యాల ఎస్పీ భాస్కర్,డిఎస్పి ప్రకాష్,ధర్మపురి సిఐ బిళ్ళ కోటేశ్వర్,ఎస్సై ఏలూరు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోజున బ్రహ్మోత్సవాలకు భారీ భాద్రత ఏర్పాట్లను క ల్పిస్తున్నట్లు బ్రహ్మోత్సవాలు వేడుకలను సమయం దగ్గర పడుతుండడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలిస్తున్నారని ఆలయముకు ద్వారం నుంచి దైవదర్శనం చేసుకుని వరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్నట్లు ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని వాహనాలను రోడ్డుకి ఇరువైపులా నిలువ పెట్టకుండా చూసుకోవాలని వాహనదారులకు ఇబ్బంది కలవకుండా సాఫీగా వెళ్లడానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం దైవదర్శనానికి వెళ్లే క్యూ లైన్లను పరిశీలించారు. గట్టి బందోబస్తు పోలీస్ భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్ దేవస్థానం రెన్యువేషన్ కమిటీ,అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతోత్సవం



మెట్‌పల్లి, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): సంత్ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాన్ని సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని భోగ్, బండార్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యువతులు, మహిళలతో కలిసి బంజారా సాంప్రదాయ నృత్యంతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికీ ఆరాధ్యుడేనన్నారు. గిరిజనులకు దశ దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని వెల్లడించారు. దీంతో శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు.గిరిజనుల అభివృద్ధికి, సంస్కృతి, సాంప్రదాయాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఇంకెక్కడా జరపడం లేదంటే ఇది మన రాష్ట్ర గొప్పతనమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24 కోట్ల రూపాయలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా గిరిజనుల ఆత్మగౌరవం ప్రతిబింభించేలా సేవాలాల్ బంజారా భవనాన్ని సీఎం కేసీఆర్ గారు నిర్మించారాని అన్నారు. తెలంగాణలో అన్ని కులాలు, మతాలు, సమానంగా గౌరవిస్తూ సాంప్రదాయాలు, ఆచారాలను సీఎం కేసీఆర్ కాపాడుతున్నారని తెలిపారు.మెడికో విద్యార్థి ప్రీతి అకాల మరణంకు కారకులైన షైఫ్ కు కఠిన శిక్ష వేయాలని,వారి మృతి పై రెండు నిమిషాలు మౌనం వహించారు. ఈకార్యక్రమంలో ఆర్టీవో శ్యాంనాయక్, ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాదవ్ వెంకట్రావు, బంజారా యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత , వైస్ చైర్ పర్సన్ వెంకటేశ్వరరావు, మెట్టుపల్లి, మల్లాపూర్ ఎంపిపిలు, జెడ్పిటిసి సభ్యులు, సర్పంచులు, ఉత్సవ కమిటీ సభ్యులు భూక్య గోవింద్ నాయక్, జరుపుల రాయల్, నునవాత్ రాజు, జరుపుల గోవింద్, గుగ్లవత్ శివాలాల్, జరుపుల వసంత్, రాజేందర్, భీంరాజ్, భూమా నాయక్, రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

## కోరా ఉన్నత పాఠశాలలో ఘనంగా ఐకానిక్ సైన్స్

కరీంనగర్, ఫిబ్రవరి 27 (మనం న్యూస్): నగరంలోని విద్యానగర్ కోరా ఉన్నత పాఠశాలలో 'ఐకానికి సైన్స్' పేరిట జాతీయ సైన్స్ డే ని సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ వాటి పరికల్పనలు ప్రదర్శించారు. ఇందులో భాగంగా వివిధ రకాల కాలుష్యాలు వాటి నివారణ, మానవ శరీరంలోని గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీల పనితీరు, కంటి పనితీరు, వాతావరణంలోని మార్పులు పరిణామాలు, హైడ్రాలిక్ బ్రేక్, డ్రిప్ ఇరిగేషన్ , వివిధ రకాల పనిముట్లు వాటి పనితీరుని విద్యార్థులు కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన పిల్లలలోని నైపుణ్యాన్ని ఆలోచనా శక్తిని పెంపొందిస్తుందని, వారి ప్రతిభను వెలికి తీసి వారిలో సృజనాత్మకతను అలవరుస్తుందని పేర్కొన్నారు. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన క్విజ్, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికీ సర్టిఫికెట్లు, తరగతి వారిగా మొదటి, రెండవ



బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిధులను సంబంధిత సైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డి షాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.

మనం కావలెను
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో స్టాఫ్ రిపోర్టర్లు & రిపోర్టర్లు గా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగు భాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

మంచిర్యాల, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలలో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు రిపోర్టర్లు కావలెను.
అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన,
కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు
కె. తిరుపతి రెడ్డి
సెల్ : 83339 98076